కార్పొరేట్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

ములుగురూరల్, మే 14 : కార్పొరేట్ కళాశాలలో ఇంటర్ చదివేందుకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, పీహెచ్‌సీ విద్యార్థులు ఈ నెల 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ అధికారి తుల రవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. టెన్త్‌లో 7 జీపీఏ పైన సాధించిన విద్యార్థులు http:///.telanganaepass.cgg.gov.in అనే వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వివరాలకు 9849011113 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ధాన్యం తడవకుండా చర్యలు తీసుకున్నాం

జిల్లా పౌర సరఫరాల అధికారి నర్సింగరావు

భూపాలపల్లి రూరల్, మే 14 : జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వరి ధాన్యం తడవకుండా అన్ని చర్యలు తీసుకున్నామని పౌర సరఫరాల అధికారి జీ నర్సింగ రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా మేనేజర్, కోఆపరేటివ్ అధికారితో కలిసి మంగళవారం జిల్లాలో వర్షాలు పడిన మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించినట్లు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం నుంచి దాదాపు జిల్లాలోని అన్ని మండలాల్లో అకాల వర్షం కురిసిందని, బలమైన ఈదురు గాలులు వీచాయని, రైతులు ధాన్యం రాశులపై టార్పాలిన్లు కప్పినప్పటికీ తడిసిందన్నారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని ఆరబోసి తేమ తగ్గిన తర్వాత తూర్పార పడితే పూర్తిగా కొనుగోలు చేస్తామన్నారు. కాంటాలైన అనంతరం తడిసిన బస్తాల్లోని ధాన్యాన్ని కూడా మరల ఆరబోయాలని, తేమ తగ్గిన తర్వాత వాటిని సంబంధిత రైస్ మిల్లులకు రవాణా చేస్తామని, రైతులు ఆందోళన చెందొద్దన్నారు. అదనంగా 2 వేల టార్పాలిన్లను కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉంచినట్లు నర్సింగరావు తెలిపారు.

వెంకటాపురం(నూగూరు)లో ఓటు వేసేందుకు బారులు తీరిన మహిళలు (ఫైల్)

ఓటెత్తిన మహిళలు

- ములుగు నియోజకవర్గంలో అత్యధికంగా వినియోగం

69.66 శాతం పోలింగ్ ■ ఓటు వినియోగించుకున్న 1,62,443 మంది

ములుగు, మే 14 (నమస్తే తెలంగాణ) : లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా సోమవారం ములుగు నియోజకవర్గంలో నిర్వహించిన పోలింగ్‌లో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తొమ్మిది మండలాల్లో 2,33,191మంది ఓటర్లు ఉండగా 1,62,443 మంది ఓటు వేశారు. ఇందులో 1,13,742 మంది పురుష ఓటర్లు ఉండగా 79,097 మంది ఓటింగ్‌లో పాల్గొన్నారు. 1,19,422 మంది మహిళా ఓటర్లు ఉండగా 83,337మంది ఓటేశారు. పురుషుల కంటే 4,240 మంది మహిళలు ఎక్కువగా ఓటింగ్‌లో పాల్గొన్నారు. 27మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉండగా ఇందులో 9 మంది మాత్రమే ఓటు హక్కును వినియోగించుకున్నారు. నియోజకవర్గంలోని రామవరం, ముత్తాపూర్ పోలింగ్ కేంద్రాల్లో అత్యధికంగా 92శాతం ఓటింగ్ నమోదు కాగా అత్యల్పంగా కమలాపురం పోలింగ్ కేంద్రంలో 36 శాతం ఓటింగ్ నమోదైంది. కాగా, నియోజకవర్గంలో 69.66శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఎర్రబెల్లి దయాకర్‌రావు

జడ్పీటీసీకి మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ

గోవిందరావుపేట, మే 14 : జడ్పీటీసీ తుమ్మల హరిబాబు కుటుంబాన్ని మంగళవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పరామర్శించారు. హరిబాబు తల్లి ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న దయాకర్‌రావు గ్రామానికి చేరుకొని తాన్యారాణి చిత్రపటం వద్ద నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో మాట్లాడారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గోవిందునాయక్, నర్సింహనాయక్, ప్రసాద్, దేవా, శ్రీను, హన్మంతరావు, రవి, ప్రకాశ్ ఉన్నారు.

కొనసాగుతున్న దేవాదుల పంపింగ్

కన్నాయిగూడెం, మే 14 : చొక్కారావు దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టులో మూడు మోటర్ల ద్వారా గోదావరి నీటి పంపింగ్ కొనసాగుతుండగా మంగళవారం రెండు మోటర్లను బంద్ చేశారు. ఫేస్-3లోని మోటర్-6 ఆన్ చేసి 292 క్యూసెక్కుల నీటిని భీంఘనపురం రిజర్వాయర్‌లోకి తరలిస్తున్నట్లు డీఈ శరత్, ఏఈఈ సాయిరాం తెలిపారు. ప్రస్తుతం దేవాదుల వద్ద 74.30 మీటర్ల నీటి మట్టం ఉంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, RAHIM BHAI MISTRY, R/o. H.No. 8-8-68, Khoja Mohalla, GR Gutta, Warangal, Telangana, Pin-506 002, have Changed My Name as "RAHIM MISTRY" for future purpose.
NT-327628

CHANGE OF NAME

I, M.MANASA, D/o. SUDHKAR, W/o. VALABOJU JAGAN, R/o. 18-1-28, Chaitanya nagar, near Ursu, Rangashaipet, Warangal- 506005, Have changed my name to M.MANASA, D/o. SUDHAKAR, W/o. VALABOJU JAGAN, for all future purposes.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే

ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556 9182777557
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

ములుగు రూరల్ : ఈవీఎంలను భద్రపర్చిన కార్గో వాహనానికి పార్టీల నాయకుల సమక్షంలో సీల్ వేయిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి, అధికారులు

కృష్ణకాలనీ : అంబేద్కర్ స్టేడియంలోని మినీ ఫంక్షన్ హాల్ నుంచి ఈవీఎంలను కంటెయినర్‌లోకి ఎక్కిస్తున్న సిబ్బంది

స్ట్రాంగ్‌రూమ్‌కు ఈవీఎంలు

- భూపాలపల్లి నుంచి ఎనుమాముల.. ములుగు నుంచి మానుకోటకు తరలింపు
- కంటెయినర్లలో భద్రపర్చిన సిబ్బంది
- పర్యవేక్షించిన కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా

ములుగురూరల్/ కృష్ణకాలనీ, మే 14 : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ములుగు నియోజకవర్గంలో వినియోగించిన ఈవీఎంలను మంగళవారం తెల్లవారుజామున మహబూబాబాద్ జిల్లాలోని కౌంటింగ్ కేంద్రం స్ట్రాంగ్‌రూమ్‌కు, భూపాలపల్లి నియోజకవర్గంలోని ఈవీఎంలను వరంగల్ జిల్లా ఎనుమాముల మార్కెట్‌లోని కౌంటింగ్ కేంద్రానికి తరలించినట్లు కలెక్టర్లు ఇలా త్రిపాఠి, భవేశ్‌మిశ్రా తెలిపారు. సోమవారం ఉదయం 7 నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ జరుగగా అర్ధరాత్రి వరకు ములుగు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం సీఈఆర్ క్లబ్, మినీ ఫంక్షన్ హాల్‌కు ఈవీఎంలు, ఎన్నికల సామగ్రిని సిబ్బంది తీసుకురాగా అధికారులు స్వీకరించినట్లు చెప్పారు. అనంతరం పలువురు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కార్గో వాహనాల్లో వాటిని ఆయా పార్లమెంట్ నియోజకవర్గాలకు తరలించామన్నారు. నిబంధనల ప్రకారం ఈవీఎంలను తరలించినట్లు కలెక్టర్లు తెలిపారు. భూపాలపల్లి ఎస్పీ కిరణ్‌ఖరే, ములుగు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీవో చిత్రామిశ్రా, అదనపు కలెక్టర్ శ్రీజ, ఆర్డీవో సత్యపాల్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్, ఇతర ఎన్నికల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

3 శాతం పెరిగిన పోలింగ్

భూపాలపల్లి రూరల్, మే 14 : భూపాలపల్లి నియోజకవర్గంలో గత పార్లమెంట్ ఎన్నికల కంటే ఈసారి 3 శాతం అధికంగా పోలింగ్ నమోదైందని ఎన్నికల అధికారి, కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 4 గంటల వరకే పోలింగ్ సమయం ముగిసినా ఓటర్లు ఎండను సైతం లెక్కచేయక పెద్ద ఎత్తున ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతమైన జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందంటూ హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నాటి నుంచి పోలింగ్ ముగిసే వరకు ప్రజలు అందించిన సహాయ సహకారాలు మరువలేనివన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగస్వాములైన అధికారులు, ప్రజలకు కలెక్టర్ కృతజ్ఞతలు తెలిపారు.

18న సదరం క్యాంపు

భూపాలపల్లి ప్రభుత్వ ప్రధాన దవాఖానలో ఈ నెల 18న సదరం క్యాంపు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ భవేశ్ మిశ్రా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త, రెన్యువల్ సర్టిఫికెట్ల కోసం మీ సేవ కేంద్రాల్లో స్లాట్ బుక్ చేసుకోవాలన్నారు. జిల్లా పరిధిలోని మొగుళ్లపల్లి, టేకుమట్ల, చిట్యాల, మహదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్, భూపాలపల్లి, రేగొండ, గణపురం, భూపాలపల్లి మండలాలు, భూపాలపల్లి మున్సిపాలిటీలోని శారీరక, వినికిడి, మానసిక, కంటిచూపు అంగవైకల్యం కలిగిన వారు షెడ్యూల్ ప్రకారం స్లాట్ బుక్ చేసుకొని మెడికల్ రిపోర్ట్‌తో క్యాంపుకు హాజరుకావాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులైన వారు వినియోగించుకోవాలని కలెక్టర్ కోరారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న మేడారం ట్రస్ట్ బోర్డు మెంబర్ భిక్షపతిగౌడ్

తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

ములుగురూరల్, మే 14 : వర్షాలకు తడిసిన ధాన్యాన్ని రైతుల వద్ద నుండి ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని మేడారం ట్రస్ట్ బోర్డు మెంబర్, ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజాల భిక్షపతిగౌడ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మండలంలోని సర్వాపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కల్లాల వద్ద తడిసి, రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేసి మద్దతు ధర కల్పించాలన్నారు. గిట్టుబాటు ధరలు ఇవ్వకపోతే రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. ఆయన వెంట మాజీ ఉప సర్పంచ్ రాజనర్సింహులు, గ్రామస్తులు సంతోష్‌గౌడ్, భాస్కర్, అశోక్, రవి, నారాయణస్వామి, ఆనందం ఉన్నారు.

విషపు నీరు తాగి గొర్రెలు మృతి

టేకుమట్ల, మే 14 : పురుగుల మందు కలిపిన నీరు తాగి గొర్రెలు మృతి చెందిన ఘటన మండలంలోని ద్వారకాపేటలో మంగళవారం చోటుచేసుకుంది. బాధితుల కథనం మేరకు.. గ్రామానికి చెందిన గట్టుమల్లుకు చెందిన ఐదు, చేపూరి మల్లయ్యకు చెందిన రెండు, గాజు గట్టయ్య, మద్దూరి మదనయ్య, కూకట్ల పోషాలుకు చెందిన ఒక్కో గొర్రె మొత్తం 10 గొర్లు వ్యవసాయ బావి వద్ద పురుగుల మందు కలిపిన నీరు తాగి కొద్దిసేపటికే నురగలు కక్కుతూ మృతి చెందాయి. వెంటనే కాపరులు పశువైద్యాధికారి వివేక్‌కు సమాచారం అందించడంతో ఆయన ఆదేశాల మేరకు వీఏ శారద, గోపాలమిత్రలు కుమార్, రాజేందర్, పశుమిత్ర వనిత ఘటనా స్థలానికి చేరుకొని అస్వస్థతకు గురైన మిగతా 10 గొర్లకు చికిత్స అందించి కాపాడారు. నష్టపోయిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ నాయకుడి ఆర్థిక సాయం

ఏటూరునాగారం, మే 14 : మండల కేంద్రానికి చెందిన వలస ఓంరావు కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు రూ.10వేలు ఆర్థిక సాయం ప్రకటించినట్లు నాయకుడు తాడూరి రఘు తెలిపారు. రెండు రోజుల క్రితం గాలి వానకు చింత చెట్టు విరిగి ఓంరావు ఇంటిపై పడడంతో రేకుల ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది. విషయాన్ని లక్ష్మీనర్సింహారావు దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి రూ.10 వేలు ఇవ్వడంతో బాధిత కుటుంబానికి అందించినట్లు రఘు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బాస పుల్లయ్య, గండపల్లి నర్సయ్య, ఖలీల్, చిప్ప నాగరాజు, యశ్వంత్, ఈశ్వరయ్య, మొండయ్య, సతీశ్, నరేశ్, నావని సాంబశివరావు పాల్గొన్నారు.

మంగపేటలో..

మంగపేట : మండలంలోని తిమ్మంపేట బీసీ కాలనీకి చెందిన రెడ్డి నారాయణ తల్లి ఇటీవల మృతి చెందగా, బాధిత కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహరావు సూచన మేరకు సీనియర్ నాయకుడు తాటి కృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎగ్గడి అర్జున్, దంతనపల్లి నరేందర్, గాదె శ్రీనివాసాచారి, కోరం సంతోష్, మోహన్‌రావు, శానం నరేందర్, ముప్పారపు సందీప్, జగదీశ్, నగేశ్, మధుకర్, భూక్యా రతన్‌సింగ్, ఎర్రం సింగ్, చంద్రం, బాబు, సమ్మయ్య, పూజారి సతీశ్ పాల్గొన్నారు.

ఘనంగా చందనోత్సవం

ములుగురూరల్, మే 14 : మండలంలోని మల్లంపల్లి హనుమాన్ దేవాలయంలో మంగళవారం చందనోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి మాలధారులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు బాదం ప్రవీణ్, గ్రామస్తులు ఎడ్ల అనిల్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి, శ్యామ్‌రావు, కుమార్, ద్రోణాచారి, రాజు యాదవ్ పాల్గొన్నారు.

నాలుగు ఇసుక ట్రాక్టర్ల సీజ్

వెంకటాపురం(నూగూరు), మే14 : నాలుగు ఇసుక ట్రాక్టర్లను రెవెన్యూ అధికారులు మంగళవారం సీజ్ చేశారు. తహసీల్దార్ వీరభద్రప్రసాద్ తెలిపిన వివరాల ప్రకారం.. గోదావరి ఇసుక పాయ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా ట్రాక్టర్లతో ఇసుకను తరలిస్తున్నట్లు తమకు సమాచారం అందిందని తెలిపారు. నాలుగు ట్రాక్టర్లు ఇసుకను తరలిస్తుండగా వాటిని సీజ్ చేసి రెవెన్యూ కార్యాలయానికి తరలించినట్లు వివరించారు.

ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

విధులకు గైర్హాజరైన సిబ్బందికి మెమోలు

ఆదేశించిన డీఎంహెచ్‌వో అప్పయ్య ■ మంగపేట పీహెచ్‌సీ తనిఖీ

మంగపేట, మే 14 : మండలంలోని పీహెచ్‌సీలో విధులకు గైర్హాజరైన వైద్య సిబ్బందికి మెమో ఇవ్వాలని డీడీవో నిఖిల్‌ను డీఎంహెచ్‌వో అప్పయ్య ఆదేశించారు. మంగళవారం ఆయన మంగపేట ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్య సిబ్బంది హాజరు పట్టికను పరిశీలించారు. వైద్యులు వైశాలి, స్వప్నికతో పాటు సిబ్బంది రవితేజ, ప్రవీణ్ విధులకు గైర్హాజరైనట్లు గుర్తించారు. అనుమతి లేకుండా గైర్హాజరైన వారికి మెమోలు జారీ చేసి, విధులకు హాజరు కాని రోజులకు వేతనం నిలిపివేయాలని డీడీవోకు సూచించారు. విధుల్లో అలసత్వం వహిస్తే ఉపేక్షించేది లేదని డీఎంహెచ్‌వో హెచ్చరించారు. అనంతరం వివిధ రికార్డులు, మందుల నిల్వ గది, ఇన్‌పేషెంట్ వార్డును పరిశీలించారు. అత్యవసర మందులు నిల్వ ఉంచుకోవాలని, కొరత ఉంటే జిల్లా స్టోర్ నుంచి తెప్పించుకోవాలన్నారు. ప్రతి మంగళవారం నిర్వహించే ఆరోగ్య మహిళ సెంటర్ పని తీరును తెలుసుకున్నారు. ఆయన వెంట డీడీవో నిఖిల్ కుమార్, వైద్యురాలు యమున ఉన్నారు.

విధుల్లో అలసత్వం వీడాలి

గోవిందరావుపేట : వైద్యులు, సిబ్బంది విధుల్లో అలసత్వం వహించొద్దని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీ, రంగాపురంలోని సబ్ సెంటర్‌ను ఆయన తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. దవాఖానకు వచ్చే రోగులకు చికిత్సను అందించి మందులను అందజేయాలన్నారు. గర్భిణులు ప్రభుత్వ దవాఖానలో డెలివరీ అయ్యేలా చూడాలని సూచించారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డాక్టర్ చంద్రకాంత్, డాక్టర్ సునీత, హెచ్ఏ జంపయ్య, వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు ఉన్నారు.

కొయ్యకాలుకు నిప్పు

ఆర్పి వేసిన ఫైర్ సిబ్బంది

మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

మంగపేట, మే14 : మండలంలోని కమలాపురం శివారులో మంగళవారం కొయ్యకాలుకు నిప్పంటుకుని మంటలు చెలరేగాయి. ఇదే సమయంలో బలమైన గాలులు వీయడంతో మంటలు ధాన్యం రాశుల వైపునకు విస్తరించాయి. దీంతో ఆందోళనకు గురైన రైతులు ఏటూరునాగారం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది వచ్చి మంటలు ఆర్పి వేయడంతో రైతులు ఊపిరి పీల్చుకున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

ఏటూరునాగారం, మే 14 : మండలంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో మంగపేట మండలం కమలాపురానికి చెందిన వ్యక్తి మృతి చెందాడు. మంగళవారం రాత్రి జరిగిన ఘటన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన గుగ్గిల్ల రమేశ్ (42) తన కుమారుడి వివాహానికి కన్నాయిగూడెం మండలంలోని బంధువుల వద్ద తెచ్చిన అప్పు తిరిగి చెల్లించి శంకరాజుపల్లిలోని బంధువుల ఇంటికి వెళ్లి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్న క్రమంలో ఇసుక లారీ ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో బలమైన గాయాలు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి భార్య పదేళ్ల క్రితం చనిపోగా ఇద్దరు పిల్లలున్నారు. కాగా, ఘటనా స్థలాన్ని ఎస్సై కృష్ణ ప్రసాద్ సందర్శించి విచారణ చేపట్టారు. మృతుడు వ్యవసాయ కూలీగా పనిచేస్తుంటాడు.

ధాన్యంపై టార్పాలిన్ కప్పుతున్న రైతు

అకాల వర్షంతో ఆగమాగం

తడిసిన ధాన్యం, నేలవాలిన వరి

వెంకటాపూర్, మే 14 : మండల వ్యాప్తంగా సోమవారం సాయంత్రం కురిసిన అకాల వర్షంతో ఆగమయ్యారు. గాలిదుమారంతో వచ్చిన వర్షానికి ధాన్యం తడవడంతో పాటు వరి పంట నేలవాలింది. చేతికొచ్చిన పంట నేలపాలు కావడంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధాన్యంపై పరదాలు కప్పినా కొన్ని చోట్ల తడిసింది. మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన మామిడి చందర్ బైక్‌పై చెట్టు కూలడంతో ధ్వంసమైంది. కరెంట్ తీగలపై పలు చోట్ల చెట్లు పడడంతో తీగలు తెగి విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడింది.

ధన్వాడలో దత్తాత్రేయ ఉత్సవాలు..

హాజరైన డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యేలు

కాటారం, మే 14 : మండలంలోని ధన్వాడ గ్రామంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో నిర్మించిన దత్తాత్రేయ ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ వేడుకలకు హాజరైన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు మంత్రితోపాటు ఎమ్మెల్యేలు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు, పార్టీ నాయకులు స్వాగతం పలికారు. అనంతరం దత్తాత్రేయ స్వామిని దర్శించుకొని మంత్రితో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉత్సవంలో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నానని, ఇది రాష్ట్ర ప్రజలకు ఎంతో శుభాన్నిస్తుందని అన్నారు. దేశంలో ఇండియా కూటమి మెజార్టీ స్థానాలను గెలుచుకుంటుందని భట్టి తెలిపారు. కార్యక్రమంలో ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ఎమ్మెల్యేలు విజయరమణారావు, ప్రేమ్‌సాగర్‌రావు, గడ్డం వినోద్, మక్కాన్‌సింగ్, గండ్ర సత్యనారాయణరావు, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్, డీసీసీ అధ్యక్షుడు ఐత ప్రకాశ్‌రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, మల్హార్‌రావు, రాణీబాయి, నాయకులు ప్రభాకర్‌రెడ్డి, చీమల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎంకు ఎమ్మెల్యే సన్మానం

భూపాలపల్లి రూరల్ : రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను మంగళవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తన క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. మంగళవారం జిల్లాలోని కాటారం మండలంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుతో కలిసి ఆయన పర్యటించారు. అనంతరం తిరుగు ప్రయాణంలో భూపాలపల్లి క్యాంపు కార్యాలయానికి రాగా ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికారు. పుష్పగుచ్ఛాలు అందజేసి శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో నాయకులు సాంబమూర్తి, మహేందర్, కరుణాకర్ పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు

అసభ్యకర మెసేజ్‌లు పంపిన వ్యక్తిపై కేసు

గోవిందరావుపేట, మే 14 : మొబైల్‌కు అసభ్యకర మెసేజ్‌లు పంపిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు పస్రా ఎస్సై ఏ కమలాకర్ మంగళవారం తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండలంలోని దుంపిల్లగూడెం గ్రామానికి చెందిన కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి మొబైల్‌కు నాలుగు రోజులుగా 83329 06084 నంబర్ నుంచి వాట్సాప్‌లో అసభ్యకరంగా సందేశాలు వస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆ నంబర్‌కు శ్రీనివాస్‌రెడ్డి కాల్ చేయగా అసభ్యకరంగా దూషించడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడని ఎస్సై తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

తడిసిన ధాన్యాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

రైతులు అధైర్య పడొద్దు..

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

గణపురం, మే 14 : రైతులు అధైర్య పడొద్దని, అకాల వర్షంతో తడిసిన ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు భరోసా ఇచ్చారు. మంగళవారం సొసైటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులకు తనతో పాటు సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నారని భరోసా ఇచ్చారు. తడిసిన ధాన్యం కొనుగోలు విషయమై మంత్రి, కమిషనర్‌తో మాట్లాడానని అన్నారు. దెబ్బతిన్న పంటలను సర్వే చేయించి రైతులను ఆదుకుంటామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఆయన వెంట కాంగ్రెస్ మండలాధ్యక్షుడు రేపాక రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్‌యాదవ్, వైస్ ఎంపీపీ అశోక్, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్‌గౌడ్ కోఆప్షన్ సభ్యుడు చోటేమియా, నాయకులు దూడపాక శంకర్, కట్కూరి శ్రీనివాస్, ప్రశాంత్, దుర్గయ్య, కృష్ణ, మార్క మొగిలి, ఎం కుమార్, గుర్రం తిరుపతి తదితరులున్నారు.

ఓవర్సీస్ స్కాలర్‌షిప్‌నకు దరఖాస్తుల ఆహ్వానం

భూపాలపల్లి రూరల్, మే 14 : నేషనల్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని ఏటూరునాగారం ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. విదేశాల్లో మాస్టర్స్ లెవల్, పీహెచ్‌డీ చదవాలనుకునే విద్యార్థులు ఈ స్కీంకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన వారు ఈ నెల 31లోగా https://overseas.tribal.gov.in వెబ్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీడీ సూచించారు.

విద్యుదాఘాతంతో దుక్కిటెద్దు మృతి

మహదేవపూర్, మే 14 : విద్యుదాఘాతానికి దుక్కిటెద్దు మృతి చెందిన ఘటన మండలంలోని ఎడపల్లి గ్రామంలో మంగళవారం జరిగింది. స్థానికుల కథనం మేరకు మండల కేంద్రంలోని దొడ్డిపట్ల మధుకు చెందిన దుక్కిటెద్దు మేత కోసం వెళ్లింది. కాగా ఎడపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన విద్యుత్ తీగలు తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. మృతి చెందిన ఎద్దు విలువ సుమారు రూ. 1.10 లక్షలుంటుందని, తనను ప్రభుత్వం ఆదుకోవా